## వేలంపాటలో అమ్మవారి ముక్కుపుడకను దక్కించుకున్న శంషాబాద్ మండల్ బిజెపి ఉపాధ్యక్షుడు దేశపగ రవి..



**ప్రజావినికిడి (శంషాబాద్):అక్టోబర్ 13:** శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గ మాత అమ్మ వారి ముక్కుపుడక ను శనివారం వేలంపాట నిర్వహించారు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన వేలంపాటలో శంషాబాద్ మండల బిజెపి ఉపాధ్యక్షులు దేశపాగ రవి (2,02,000 /-) రెండు లక్షల రెండు వేల రూపాయలకు అమ్మవారి ముక్కుపుడకను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా దేశపాగ రవి మాట్లాడుతూ పెద్దగోల్కొండ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాల తో ఉండాలని పాడి పంటలు వ్యాపార సంస్థలు బాగా అభివృద్ధి చెందాలని దుర్గామాత అమ్మవారిని వేడుకున్నానని చెప్పారు.అనంతరం అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,దుర్గామాత దేవినవరాత్రులు పురస్కరించుకొని ముక్కుపుడక కైవసం చేసుకున్నటువంటి దేశపాగ రవి కుటుంబ సభ్యులకి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు అనేగౌని శ్రీకాంత్ గౌడ్,మంచర్ల యాదయ్య,శ్రవణ్, శ్రీశైలం,రాజు,శ్రీనాథ్, రమేష్,రాజశేఖర్ రెడ్డి, మల్లేష్,నరసింహ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన

### పెద్ద గోల్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్..



ప్రజావినికిడి, (శంషాబాద్):అక్టోబర్ 13,శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామ నాయకులు విజయదశమి పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తన నివాసంలో కలిసి విజయదశమి పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజ్, కే.చంద్రారెడ్డి ని కలిసి విజయదశమి పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు దేశాపగా బిక్షపతి,ఏ.శ్రీధర్ గౌడ్, సి.శ్రీనివాస్, వై.యాదగిరి,కే.బాబు కిరణ్,ఏ.యాదయ్య గౌడ్,పి.నర్సింహా గౌడ్,రాజ్ శేకర్ రెడ్డి, ఈ.రాజేందర్,కుమార్, ఆరిఫ్,తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబర్ పేట్ ప్లే గ్రౌండ్ లో దసరా సంబరాలు...

### చెడుపై మంచి సాధించిన దానికి నిదర్శనమే విజయదశమి : ఉప్పు సత్యనారాయణ...



ప్రజావినికిడి, (అంబర్ పేట్): అంబర్పేట్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబర్పేట్ సిపిఎల్ గ్రౌండ్ లో వాకర్స్ దసరా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వాకర్స్ అందరూ ఒకరికొకరు జమ్మి ఆకును ఇచ్చి పుచ్చుకొని అలాయ్ బలాయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ తరపున ప్రముఖ సోషల్ వర్కర్ ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిందన్న దానికి నిదర్శనమే విజయదశమి పర్వదినమని అన్నారు.కుల మతాలకు అతీతంగా ఈ పండుగను జరుపుకోవడం అంటే మంచి చెడుల మధ్య జరిగిన పోరాట ఫలితం గానే విజయదశమి పర్వదినం ప్రాముఖ్యతను సంతరించుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అంజయ్య గౌడ్,ఆర్టీసీ రాములు, వెంకటేశ్వర్లు,ప్రభాకర్, నరసింహులు, గడ్డమీది సత్యనారాయణ,నక్క రమేష్,మల్లేష్ గౌడ్, పూజారి సోమయ్య గౌడ్,దేవేందర్, జగదీష్,గోపాల్, వినీత్,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తన్న అలాయ్ బాలయ్ కార్యక్రమం లో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..అందే బాబాయ్య...

### కొత్త రాజకీయ వరవడిని సృష్టించిన దత్తన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి







ప్రజావినికిడి,(హైదరాబాద్):హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నాంపల్లి ఎగ్జిబ్యాషన్ గ్రౌండ్ లో నిర్వహించిన అలాయ్ బలాయ్ కార్యక్రమం లో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబన్న పాల్గొన్నారు. దత్తత్రాయ వారిని ఘనంగా సన్మానించి స్వాగతించారు. దత్తత్రాయ అలాయ్ బాలయ్ కార్యక్రమం గత అనేక సంవత్సరాలనుండి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలతో భిన్నమైన పార్టీ నాయకులను భిన్నమైన సిద్ధంతాలు కలవరిని ఒకే వేదిక మీదికి తేవడం అనేది రాజకీయాలలో కొత్తసంప్రదాయాలనుసృష్టించారు.ఆ సంప్రదాయం తెలంగాణ ఉద్యమములో జెఏసి ఎరుపాటుకు ఎంతో స్ఫూర్తి అని అన్నారు. అదేవిదంగా కార్యక్రమం లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కిడా:లక్ష్మణ్ ఎంపీ ఈటలరాజేందర్ ఎంపీ ని కలసి దసరా జమ్మినీ ఇచ్చిశుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమం లో తెలంగాణ కళాకారుల ఆటపాటలు, తెలంగాణ రుచి కర వంటకాలతో అందరిని సంతృప్తి పరచినకార్యక్రమం అని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు..

### తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్..



ప్రజావినికిడి,(షాద్ నగర్): తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని కొడంగల్ లోని ఆయన నివాసంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అందె మోహన్.

## మల్ రెడ్డికి వక్కలంక శుభాకాంక్షలు... మల్ రెడ్డిని మంత్రిగా చూడాలి.



ప్రజావినికిడి,(ఇబ్రహీం పట్నం): అక్టోబర్13: కొట్టుకుపోయినశాసనసభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి పుట్టినరోజు సందర్భముగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు శాలువాతో శుభాకాంక్షలు తెలియ చేసి బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వక్కలంక శ్రీనివాసరావు మాట్లాడుతూ, మాట్లాడుతూ మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి రావాలని ఈ సందర్భంగా వక్కలంక శ్రీనివాసరావు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు స్వరూప్ రాజ్ పాల్గొని మల్ రెడ్డి రంగారెడ్డి కి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎర్రబోడలో గంజాయి గ్యాంగ్ రెచ్చిపోయింది...



ప్రజావినికిడి,(శంషాబాద్):రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్ గూడా ఎర్రబోడలో గంజాయి గ్యాంగ్ రెచ్చిపోయింది. ఉదయం వాకింగ్ చేసి ఇంటికి వస్తున్న వాకర్స్‌పై గంజాయి గ్యాంగ్ కర్రలతో దాడి చేశారు. అడ్డు వచ్చిన వారిపై సైతం దాడి చేశారు





## ఘనంగా కొత్తపేట భవాని అమ్మవారి శరన్నవరాత్రి వేడుకలు..


### ఆదివారం రోజు తో ముగింపు..





ప్రజావినికిడి,(కొత్తపేట):కొత్తపేట ముఖ్య కోడలిలోఉన్న జై భవాని మాత మందిరంలోతొమ్మిది రోజుల పాటు అమ్మవారి సేవా అనంతరం దీక్షా విరమణ తరువాత భవానీ మాత ఆలయ ఛైర్మన్ ఋషి అన్నా వైస్ ఛైర్మన్ కాటం రాజు అన్నా ఆలయ మనేజర్ వేణు అన్నా ఆలయ ప్రధాన పూజారి జగదీశ్వర్ శర్మ 9.రోజుల పాటు అమ్మవారి సేవాలో పాల్గొన్న మలాధారణ చేసిన భక్తులను సన్మానించడం జరిగింది.తదనంతరం రాత్రి 7 గంటలకు శివయ్య వేషధారణతో నృత్య ప్రదర్శనలు చేయడం జరిగింది.ఈ వేడుకలను తిలకించడానికి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని వారి మొక్కలను తీర్చుకొని ఆనంద పరవశులయ్యారు. అలాగే అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగినది.

## భాజపా ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి నివాసంలో శ్రీ శ్రీ సాయి స్తుతి పూజా... పాల్గొన్న ఏడెల్లి అజయ్ బృందం..




**ప్రజావినికిడి, (జూబ్లీహిల్స్):అక్టోబర్ 13,** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి నివాసంలో శ్రీ శ్రీ శ్రీ సాయి స్తుతి పూజా కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ తో పాటు గొల్నక డివిజన్ బిజెపి అధ్యక్షులు మూల రవీందర్ గౌడ్, ఏడెల్లి భాస్కర్, సుధగాని శ్రీధర్ గౌడ్, ఏం.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రిని కలిసిన సీనియర్ కాంగ్రెస్ నేత కెఎస్ ఆనంద్ రావు..



ప్రజావినికిడి, (హైదరాబాద్):అక్టోబర్ 13, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది,కోట సుశీల సత్యనారాయణ సేవా ట్రస్ట్ ఛైర్మన్ కేఎస్ ఆనంద్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శాలువా కప్పి,బొకే ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఆనంద్ రావు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కొనియాడారు. అనంతరం కెఎస్ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యకర్తల మనిషి అని,ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా,తీరికలేని సమయంలోను కార్యకర్తల ను పలకరించి, యోగక్షేమాలు తెలుసుకోవడం తమ అదృష్టమన్నారు.

## కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న షాద్ నగర్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు మల్చలం రాము..



ప్రజావినికిడి,(శంషాబాద్): మాస్వగ్రామమైనటువంటి శంషాబాద్ మండలం చౌదర్ గూడాగ్రామంలో విజయదశమి సందర్భంగా ఊరిలోని అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న బిజెపి షాద్ నగర్ పట్టణ ఉపాధ్యక్షులు మల్చలం రాము అలాగేవారి కుటుంబ సభ్యులు అదేవిధంగా నవరాత్రులు అమ్మవారికి అలంకరించిన చీరల ను గ్రామానికి చెందిన యువకులు ఉత్సాహంగా వేలంలో తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మహిళలు యువకులు ఉత్సాహంగా పాల్గొని విజయదశమిని ఘనంగా జరుపుకున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# గూడూరులో అంగరంగ వైభవంగా

## దుర్గ మాత నిమజ్జనం చేసిన కమిటీ సభ్యులు..

**భక్తి భవనతో ప్రోత్సహించడం కమిటీ చేసుకున్న గొప్ప నిర్ణయం..**

**మాజీ సర్పంచ్ సత్తయ్య..**

**గ్రామ ప్రజలని అమ్మవారు చల్లగా చూడాలని కోరుకున్న**

**మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా..**






ప్రజావినికిడి, (కొత్తూర్):అక్టోబర్ 13, రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని గూడూరు గ్రామంలో అంగరంగ వైభవంగా దుర్గ మాత నిమజ్జనం చేసిన దుర్గ మాత కమిటీ సభ్యులు దుర్గామాత కమిటీ సభ్యులు.గ్రామ మాజీ సర్పంచ్ సత్తయ్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుంచి అమ్మవారిని కొలుస్తున్నామని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద ముసలి వాళ్లు నిమజ్జనంలో పాల్గొంటారు.మాజీ సర్పంచ్ సత్తయ్య, దుర్గ మాత కమిటీ సభ్యులకు, పెండ్లిమడుగు రాజు గౌడ్, పెండ్లి మడుగు కుమార్ గౌడ్,గుండు నారాయణ,శివ,రాజ్ ముదిరాజ్,కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.9 నవరాత్రులు అమ్మవారు వివిధ రూపాలలో కొలిచి యువకులకు మాలధారణాలు ఏర్పాటు చేసినందుకు హిందుత్వంలో భక్తి భావన పెంపొందించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు కమిటీ సభ్యులకు తెలిపారు. యువకులకు చెడు దారి పోకుండా హిందుత్వం తో భక్తి భవనతో ప్రోత్సహించడం కమిటీ చేసుకున్న గొప్ప నిర్ణయం అని అన్నారు.మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా మాట్లాడుతూ, గ్రామంలో 9 నవరాత్రులు భజన భక్తులతో ఉదయం సాయంత్రం పూజలు చేస్తున్నామని ప్రత్యేకంగా భక్తులు అన్నదాన కార్యక్రమాలు కూడా జరుగుతాయని సహకరిస్తూ కమిటీ సభ్యులకు దయానంద్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు రాజకీయాలకు అతీతంగా దుర్గామాత దేవిని పూజించడం ఎంతో విశేషమని యువకులు యువతులు మహిళలు కోలాటాలతో బతకమ్మ పాటలతో అంగరంగ వైభవంగా నిమజ్జనంలో పాల్గొంటారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒకరికి అమ్మవారు చల్లగా చూడాలని దయానంద్ గుప్తా కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,పెండ్లి మడుగు రాజ్ గౌడ్, పెండ్లి మడుగు కుమార్ గౌడ్,గుండు నారాయణ,గుండు శివరాజ్,పి. రాఘువేందర్ గౌడ్,పి. శ్రీకాంత్ గౌడ్,కే.నవీన్ గౌడ్,శ్రీశైలం ముదిరాజ్,సంజీవ, గుండు రవికాంత్,గట్టు రాజేష్,గట్టు శివలింగం,గుండు రాఘువేందర్,బి. పోచయ్య,కే.శేఖర్ ముదిరాజ్,గుండు వసంత్,గట్టుఅనిల్, గట్టు మహేందర్, నవీన్ గ్రామంలో చిన్నల్లు పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు.


# ఆకాశానికి అవధులు లేవు..

## అక్రమ షెడ్ నిర్మాణాలకు

**హయత్ నగర్ సర్కిల్ -3 లో**

# హద్దులు లేవు...

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత అవినీతి అక్రమాలను ఏ మాత్రం ఉపేక్షండం లేదు.కొందరు అధికారులు ప్రభుత్వానికి అవినీతి మరకలు అంటిస్తున్నారు.ఎల్బీనగర్ జోన్,హయత్ నగర్ సర్కిల్ -3..లో బి.ఎన్.రెడ్డి డివిజన్,టీచర్స్ కాలనీ ప్రధాన రహదారిలో, ప్రభుత్వం నుండి ఏలాంటి అనుమతులు లేకుండా తమ ఇష్టానుసారంగా అక్రమ షెడ్ నిర్మిస్తున్నారు.ఈ అక్రమ షెడ్ నిర్మాణం పై టి.పి.ఎస్.టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఫిర్యాదు చేసిన అటు వైపు కన్నెత్తి చూడని వైనం..అందుకు కారణం చీకటి ముడుపులు తీసుకొని, క్విడ్ ప్రోకో కు, తెరలేపి..ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ అక్రమ షెడ్ నిర్మాణ దారులకు పరోక్షంగా సహకరిస్తూ..ప్రజలకు ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని,పూర్తిగా పోగొడుతున్న హయత్ నగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు..




# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేతావత్ తులస్య

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నశంషాబాద్ పోలీసులు..**

ప్రజావినికిడి, (శంషాబాద్):అక్టోబర్ 13,శంషాబాద్ మండల్ పరిధిలో పాలమాకుల గ్రామం నుండి కొత్తూరు గ్రామానికి అని వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేతావత్ తులస్య మృతి చెందారు.శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం నాడు సుమారు 08:00 గంటలకు ఫిర్యాదుదారుడి తండ్రి కేతావత్ తులస్య తండ్రి కేతావత్ రామ్‌జీ,వయస్సు 51 సంవత్సరాలు రైతు, లంబాడా,ఇంటి నుంచి బయలుదేరి వ్యవసాయ పనుల నిమిత్తం ప్యాషన్ ప్లస్ బైక్ బేరింగ్ నంబర్
టి జి 07 టి ఆర్ 7229 పై పాలమాకులకు వెళ్లాడు.అదే రోజు వ్యవసాయ పనులు ముగించుకుని అతని తండ్రి పాలమాకుల గ్రామం నుండి కొత్తూరు గ్రామానికి అని వెళుతుండగా, మార్గమధ్యంలో దాదాపు10:00 గంటలకు అతని తండ్రి ఎన్ హెచ్ -44 రహదారి, పాలమాకుల గ్రామం పరిధి లోని ప్రధాన రహదారి దాటుతుండగా,అదే సమయంలో శంషాబాద్ నుంచి షాద్‌నగర్ మార్గంలో వెళ్తున్న లారీ నెం.టి ఎన్ 52




ఏ ఏ 8595, ఆ లారీ డ్రైవర్ తన లారీని అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఫిర్యాదుదారుడి తండ్రి ప్యాషన్ ప్లస్ బైక్ బేరింగ్ నంబర్ టి సి 07 జి టి ఆర్ 7229 పైకి దూసుకెళ్లాడు. దీంతో ఫిర్యాదుదారుడి తండ్రి కేతావత్ తులస్య రోడ్డుపై పడిపోవడంతో తల, కుడిచేయి,రెండు కాళ్లు,ఇతర శరీర భాగాలపై తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందగా,అక్కడ వున్న స్థానికులు ఈ విషయం ఫిర్యాదుదారుడుకి ఫోన్ ద్వారా విషయం తెలియజేయగా.ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఫిర్యాదుదారుడు సంఘటనా స్థలానికి చేరుకుని,తన తండ్రి ఆక్సిడెంట్ అయి రోడ్డు పై పడి చనిపోయినదు అని గమనించి పిఎస్ కి వచ్చిలారీ




డ్రైవర్‌పై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు పోలీసులను కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ నాయకులు కే. చంద్ర రెడ్డి



ప్రజావినికిడి, (శంషాబాద్): విజయదశమి పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ నిశంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, నాయకులు కే చంద్ర రెడ్డి కలిసి శు భాకాంక్షలు తెలిపారు.విజయదశమి సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,బొకే అందిస్తూ దసరా శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, సీనియర్ నాయకులు కే.చంద్ర రెడ్డి,ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్.. చౌదర్ గూడ మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్..



ప్రజావినికిడి, (శంషాబాద్): దసరా పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తను నివాసంలో చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్ కలిసి దసరా పండగ సందర్భంగా మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలుపుతూ,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బక్క ప్రేమ్ కుమార్,కమ్మదనం వినోద్ గౌడ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజావినికిడి, (హైదరాబాద్):**
హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్ లో దసరా పండగా సందర్భంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న దత్తన్న ఆలయ్ బాలయ్ కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త...



# దసరాకు డిఎలు ఎందుకు తేలేదు..

**గత ముఖ్యమంత్రి కలవక..ప్రస్తుత ముఖ్యమంత్రి రోజు కలిసినా..**

**ఉద్యోగులకు ఒరిగింది ఏమీ లేదు... ఉద్యోగులు అప్రమత్తం కండి..**

**టీఎం - పిహెచ్ ఈ యు హెచ్ (1) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రాజశేఖర్..**



ప్రజావినికిడి, (హైదరాబాద్):అక్టోబర్ 13,ఉద్యోగ సంఘాల జేఏసీల నాయకులు పోటీ పడి,పాలకులకు చేసిన భజనలు ఎందుకు ఫలించలేదని,
ఉద్యోగ సంఘాల పూర్వ వైభవాన్ని , ఐక్యత ను నాయకుల స్వార్ధ ప్రయోజనాల కోసం పాలకులకు తాకట్టు పెట్టి వేడుక చూస్తున్నారంటూ ఉద్యోగులు నాయకుల పై భగ్గుమంటున్నారని జి.రాజశేఖర్ ధ్వజమెత్తారు. మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేసి, బ్రతిమాలుకునే బదులు ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాల ఐక్య ఉద్యమ కార్యాచరణ ను ప్రారంభించి ఉంటే గౌరవంగా ఉండేదని ఉద్యోగులు అనుకుంటున్నారని ఆయన అన్నారు. మాజీ ముఖ్య మంత్రి ఎవరినీ కలవనివ్వలేదని, ప్రస్తుత ముఖ్య మంత్రి మన బుజాలమీద చేతులేసుకు తిరుగుతున్నట్లుగా ఉంటారని,
ముఖ్య మంత్రి ఉద్యోగ సంఘాల తో మీటింగ్ కు రావడమే మహాభాగ్యంగా ఉద్యోగ సంఘాలు భావించడమే డిఏలు రాకపోవడానికి కారణమన్నారు.జేఏసీ లీడర్లు అన్ని సంఘాల నాయకులు ఊహల్లో తేలిపోతున్నారని,ఇక అదిగో డిఎ అంటే, ఇదిగో పెరిగిన జీతాల లెక్కల చిట్టా అంటూ వాట్సాప్ ల్లో మూత మోగించడం తప్ప సాధించింది ఏమీలేదని ఆయన దుయ్యబట్టారు. అప్పటికే ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరం గడిచినా ఉద్యోగ వర్గాన్ని పట్టించుకోకుండా సమస్యల పట్ల దాటవేతధోరణి అవలంభిస్తున్న విషయాన్ని సరిగా ఉద్యోగ సంఘాల జేఏసీలు గమనించకపోవడం సూచన ఏమన్నారు. మాజీ ముఖ్య మంత్రి సంఘాల ను కలవకపోవడం ఉద్యోగులకు ఏమి ప్రయోజనం చేకూరాలేదని,ప్రస్తుత ముఖ్యమంత్రి రోజూ కల్సినా మనకి ఒరిగింది అంతకన్నా ఏమీ లేదని రాజశేఖర్ దుయపెట్టారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే తుంటేసి మొద్దేత్తుకున్నామని, ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యోగులు రుసరుస లాడుతున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో మొదటి తారీకున జీతాలు అందేవని, జిపిఎఫ్ లోన్ పెడితే మూడోనాడు అవసరానికి చేతికందేదని, ప్రభుత్వం ఇవ్వాల్సిన డిఎ లు రొటీన్ గా వచ్చేవని,ఇంతలా అడిగించుకున్నది లేదని,ఏ పార్టీ ప్రభుత్వం ఐనా ఉద్యోగ సంఘాలు సంఘాలు ఇంతలా సాగిలపడింది చూడ లేదని, ఉమ్మడి రాష్ట్రం లోనే ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలకు ఉన్న గౌరవం తెలంగాణ రాష్ట్రం ఆయుర్వేదించిన తర్వాత లేకుండా పోయిందని రాజశేఖర్ నిష్టూర మాడారు. ఎంత దౌర్భాగ్యం కాకపోతే,మొదటి తేదీన జీతం,ట్రెజరీ లో ఆమోదం పొందిన బిల్లులకు నగదు ఇవ్వాలనేది కూడా ఒక డిమాండ్ కావడమేంటి అని ప్రశ్నించారు. ఇలాంటి విషయాలను డిమాండ్లు గా వ్రాసుకోవల్సిన దురదృష్ట కరమైన పరిస్థితులను చూస్తామనుకోలేదని, సాధారణ ఉద్యోగులు నెత్తీ నోరు బాదుకుంటున్నారని, సొంత రాష్ట్రం కోసం కొట్లాడి సాధించింది ఇందుకేనా అని రాజశేఖర్ ప్రశ్నించారు. రాజకీయ నాయకుల మాటలు నమ్మి ఎగిరెగిరి దంచినందుకు ఉద్యోగులకు ఈ శాస్తి జరగాల్సిందేనని, తెలంగాణ ఉద్యమానికి ఆయువు పట్టుగా నిలిచి శిఖరాగ్రాన మెరిసిన, తెలంగాణ ఉద్యోగ సంఘాల ఘనచరిత్ర ఇక గత చరిత్ర గా మిగిలిపోవడమేనా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగులు ఆలోచించుకోవలసిన తరుణం తరుణం ఆసన్నమైందనిజేఏసీ నాయక మిత్రులు,ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మికులు ముందుగా తిట్టుకోవల్సింది తిరగబడాల్సిందీ ప్రభుత్వం మీద కాదని, మన నాయకత్వం మీదనే అని రాజశేఖర్ అభిప్రాయపడ్డారు. ఇకనైనా వెన్నుముక సవరించుకొని,రొమ్ము విరుచుకొని, తలెత్తి హక్కుల పరిరక్షణ కై తక్షణం సన్నద్ధులు కావాలని,యావత్తు తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులం అంతా వెనకాలే ఉంటామని టీఎం %డ% పిహెచ్ ఈ యు హెచ్ (1) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రాజశేఖర్ స్పష్టం చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

